అకాల వర్షంతో అగచాట్లు!

200ఎకరాలకు పైగా పంట నష్టం..

మంచాల: అకాల వర్షంతో రైతాంగానికి తీరని నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా చేతికి వచ్చిన పంటలు దెబ్బతిన్నడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అకాల వర్షాల కారణంగా ఇబ్రహీంపట్నం , మంచాల ,యాచారం మండలాల్లో అధికారుల లెక్కల ప్రకారం 200 ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది. మంచాల మండలంలో 70 ఎకరాల పండ్ల తోటలు, 20 ఎకరాల కూరగాయ తోటలు, యాచారం మండలంలో 25 ఎకరాల పండ్ల తోటలు, 20 ఎకరాల కూరగాయ తోటలు, ఇబ్రహీంపట్నం మండలంలో 40 ఎకరాల పండ్ల తోటలు, 20ఎకరాల వరకు కూరగాయ తోటలు దెబ్బతిన్నాయని అధికారులు పేర్కొన్నారు. మంచాల మండలంలో అధికంగా బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి. బొప్పాయి కాత పూత దశలో ఉండటంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికిరాని విధంగా పూర్తిగా పాడైపోయాయి. అలాగే, మూడు మండలాల్లో 65 ఎకరాలు వరకు మామిడి తోటలు దెబ్బతిన్నాయి. పెద్ద ఎత్తున మామిడి కాయలు నేలరాలిపోయాయి. మరో 55 ఎకరాల్లో కూరగాయ తోటలు నీట మునిగి ఎందుకు పనిరాకుండా పోయాయి.



ఆరుట్లలో దెబ్బతిన్న బొప్పాయి తోట

కరువులో కాపాడుకున్నాం..

వర్షాలు కురవక, మండుతున్న ఎండలకు భూగర్భ జలాలు అందుగంటాయి. బోరు బావుల్లో కూడా నీరు అందని దుస్థితి. ఇలాంటి పరిస్థితిలో రైతులు ఉన్న కొద్దిపాటి నీళ్లతో పంటలను కాపాడుకుంటూ వచ్చారు. తీరా పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షంతో పంటలు పూర్తి ధ్వంసమవడంతో జీర్ణించుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంటలు గంట వ్యవధిలోనే నాశనం అవడంతో తట్టుకోలేకపోతున్నామని అన్నదాతలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



వర్షాలకు నేలరాలిన మామిడి కాయలు

ఎకరాకు రూ.4లక్షలు



బొప్పాయి పంట సాగుకు అధికంగా ఖర్చు వస్తుంది. వర్షం కారణంగా ఎకరాకు రూ.3నుండి 4లక్షల వరకు నష్టం వాటిల్లింది. తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కోలుకోలేని దెబ్బ తగిలింది.

– దండు భగవంత్‌రెడ్డి, రైతు ఆరుట్ల

నివేదిక పంపుతాం..



గ్రామాల్లో పంట నష్ట వివరాలను సేకరించాం. వర్షాల కారణంగా మంచాల మండలంలో అధికంగా బొప్పాయి పంట దెబ్బతిన్నది. కచ్చితంగా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం..

– జ్యోతి శ్రీ, మండల వ్యవసాయాధికారి–మంచాల

కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ రాజ్యం

పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం ఉంటుందని, పీసీసీ సభ్యుడు అయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని రావిచేడ్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలాయని, ప్రజలను నట్టేటా ముంచాయని విమర్శించారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, విఠలయ్యగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తో రాష్ట్రం అప్పుల పాలు

తలకొండపల్లి: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా కాంగ్రెస్ నేత, శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని లింగారావుపల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. చేతి గుర్తుపై ఓటు వేసి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న బీజేపీకి ఓటు వేయొద్దన్నారు. అలాగే, పదేళ్ల పాలించి రాష్ట్రాన్ని అప్పులపాలు జేసిన బీఆర్ఎస్‌కు కూడా ఓటు వేయొద్దన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మల్లురవిని గెలిపించాలి

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డిలు కోరారు. ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో బుధవారం అభ్యర్థి రవికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

యాచారం: చేతి గుర్తుకు ఓటేసి నా భర్తను భువనగిరి ఎంపీగా గెలిపిస్తే.. సేవకుడిగా పని చేస్తాడని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సతీమణి డింపుల్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని నందివనపర్తి, అయ్యవారిగూడెం, ఎనికిందితండాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో అత్యధిక నిధులు తెచ్చి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఐదునెలల కాలంలోనే ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అనేక హామీలను అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ, స్నేహరెడ్డి, జయమ్మ, శ్రీనువాస్ ఉన్నారు.

నేడు మంత్రి జూపల్లి రాక

తలకొండపల్లి: తలకొండపల్లి మండలానికి గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నారని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయమే లక్ష్యంగా మండల కేంద్రంతో పాటు, పడకల్, చంద్రధన, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ప్రచారానికి మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజి సింగ్, బూత్ కమిటీ కోఆర్డినేటర్ ఇందిరా శోభన్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరవుతున్నట్లు డోకూరి చెప్పారు. నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రక్తదాన శిబిరం విజయవంతం

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం మై విలేజ్ మాడల్ విలేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలరాజుగౌడ్ స్మారకార్థం శృతిలయ కల్చరల్ అకాడమీ, సాయిరాం మెడికల్ హాల్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదానం శిబిరం విజయవంతమైంది. శిబిరాన్ని నిర్వాహకులు బాలరాజుగౌడ్, నితిన్‌పద్మలు ప్రారంభించారు. శిబిరంలో 120 మంది యువతీ, యువకుల నుంచి సంగం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తం సేకరించారు. కార్యక్రమంలో వందే మాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మాధవరెడ్డి, ఆమనగల్లు సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ బాల్‌రాం, మండల కోఆప్షన్ సభ్యుడు హాజీపాషా, సాయిరాం మెడికల్ హాలు యజమాని పాపిశెట్టి రాము, శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

పదికి పైగా ఎంపీ సీట్లు గెలువబోతున్నాం

బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు భాషా



యాచారంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న భాషా

యాచారం: రాష్ట్రంలో బీజేపీ పదికి పైగా ఎంపీ సీట్లు గెలువబోతుందని, దేశ ప్రజలు నరేంద్రమోదీ నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు భాషా పేర్కొన్నారు. భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించడం కోసం కమలం పువ్వు గుర్తుపై ఓటేయాలని కోరుతూ బుధవారం యాచారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్ద వెళ్లి ఉపాధి పనులకు నిధులు మంజూరు చేస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని మూడోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య, బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, నాయకులు జంగయ్యగౌడ్, పురుషోత్తం, నారిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొండిగౌరెల్లి గ్రామంలో..

మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో భువనగిరి బీజేపీ ఎంపీగా పోటీ చేస్తున్న బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించడం కోసం కమలం పువ్వు గుర్తుపై ఓటేయాలని కోరుతూ.. బుధవారం బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, మల్లేష్, సందీప్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను గెలిపించండి



ప్రచారం చేస్తున్న నాయకులు

తుర్కయంజాల్: పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం ఆయన రాగన్నగూడలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో 9వ వార్డు అధ్యక్షుడు ధనుంజయగౌడ్, నాయకులు శ్యామల సురేశ్, వంశీ, రమేశ్, యాదగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు

కడ్తాల్: కల్వకుర్తి పట్టణంలో బుధవారం నిర్వహించిన మాదిగల ఆత్మగౌరవ సభకు మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ జెండా ఊపి వాహన ర్యాలీ ప్రారంభించారు. అనంతరం జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ మాట్లాడుతూ..రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాదిగలకు బీఆర్ఎస్ పార్టీ సముచిత స్థానం కల్పించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు బీఆర్ఎస్ పార్టీ అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీలు లచ్చిరామ్‌నాయక్, ప్రియారమేశ్, సింగిల్ విండో డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు ఉన్నారు.



కడ్తాల్: జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్

క్లుప్తంగా

కళాకారులకు ఆర్థిక సహాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధనలో ఇటీవల సీతారామాంజనేయ కళా నాట్య మండలి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ రాయబారం గొప్ప పౌరాణిక పద్య నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్ బుధవారం నాటక ఖర్చుల నిమిత్తం, ప్రోత్సాహరూపకంగా కళాకారులు, బండెలా రామచంద్రదారెడ్డికి రూ. 10,000 అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనుమరుగవుతున్న కళలను చక్కని అభినయంతో, ఆట, పాటలతో చక్కగా ప్రదర్శించి కళలను బతికిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జంగయ్య, శేఖర్, మల్లేశ్, రాఘవాచారి, లక్ష్మీకాంత్, చెన్నయ్య, నరేష్, గణేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

మండలంలోని వెల్జాల్ శివారు ప్రాంతంలోని రామాసిపల్లి మైసమ్మ దేవాలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి నరేశ్ మృతి చెందాడు. ఈ సందర్భంగా శ్రీనివాసుయాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఓటు వజ్రాయుధం

కమిషనర్ సత్యనారాయణ



ఓటరు స్లిప్‌లను పంపిణీ చేస్తున్న సిబ్బంది

తుర్కయంజాల్ : ప్రజాస్వామ్యంలో మంచి నాయకులను ఎన్నుకోవడం కోసం ఓటు వజ్రాయుధంతో సమానమని మే నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఇంజాపూర్‌లోని 14వ వార్డులో మున్సిపల్ సిబ్బందితో కలిసి ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశారు.

ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

తలకొండపల్లి: మండలానికి చెందిన కటిక రామచంద్రయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓవైసీ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాడు. బుధవారం విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ఆస్పత్రికి వెళ్లి రామచంద్రయ్య ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ట్రస్టు ద్వారా రూ. 50 వేలు అందజేశారు. కార్యక్రమంలో వంశీ, సాయి, కుమార్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్‌షోకు తరలిన నేతలు



రోడ్‌షోకు తరలుతున్న నాయకులు

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన రోడ్‌షోకు ఆమనగల్లు పట్టణం నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో కల్వకుర్తికి తరలివెళ్లారు. తరలిన వారిలో మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కుమార్, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా నాయకులు సయ్యద్ ఖలీల్, నాయకులు రఘు, శ్రీను, శివకుమార్, ప్రసాద్, రమేశ్, మత్తయ్య, రంజిత్, ప్రవీన్ ఉన్నారు.

రైతుబంధుపై హర్షం

కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్



విష్ణుగౌడ్

తలకొండపల్లి: యాసంగి సీజన్‌లో మిగిలిపోయిన రైతుబంధు బకాయిల విడుదలపై కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు విష్ణుగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. రైతాంగానికి మేలు చేసిన సీఎంకు విష్ణుగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



తలకొండపల్లి: వెల్జాల్‌లో..



కడ్తాల్: ప్రచారం చేస్తున్న దశరథ్‌నాయక్

బీఆర్ఎస్ రాష్ట్ర నేత,
మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్

తలకొండపల్లి: అభివృద్ధి నిరోధక పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలను లోక్‌సభ ఎన్నికల్లో తరిమికొట్టాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చుతామని అంటున్న బీజేపీకి ఓటు వేయొద్దన్నారు. ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఓటు వేయొద్దన్నారు. బుధవారం మండలంలోని వెల్జాల్‌లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా శ్రీనివాసుయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ముజిబర్ రహ్మాన్, నరేందర్‌గౌడ్, పాల్గొన్నారు.

ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించండి

కడ్తాల్: బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ దశరథ్‌నాయక్ కోరారు. బుధవారం మండల పరిధిలోని గానుగుమార్లతండాలో ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా,సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్ ఉన్నారు.

ఆర్ఎస్‌పీకి మద్దతు పలకాలి

ఆమనగల్లు: మాదిగల ఆత్మగౌరవం కోసం బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు మాదిగలంతా మద్దతు పలకాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వస్పుల సాయిలు కోరారు. కల్వకుర్తి పట్టణంలో బుధవారం నిర్వహించిన ఆత్మగౌరవ సభకు ఆమనగల్లు పట్టణం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్లారు. అంతకుముందు సాయిలు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ మాదిగలను గుర్తించడం లేదని ఆరోపించారు. ఒక్క ఎంపీ స్థానం కూడా మాదిగలకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని పోలెపల్లి ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కుమార్ కోరారు. మండలం పోలెపల్లి, మంగళికుంట, కొత్తకుంట తండాల్లో బుధవారం ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఆ పార్టీ నేతలు ప్రచారం చేశారు.

ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

మాడ్గుల: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ (ఆర్ఎస్‌పీ)ను భారీ మెజార్టీతో గెలిపించాలని సింగిల్‌విండో డైరెక్టర్ రాజావర్ధన్ రెడ్డి కోరారు. మండలంలోని అర్కపల్లిలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు.

FORMAT C-1
Declaration about criminal cases

This may be published in Newspapers and TV from the day following the last date for with drawal of candidature and up to two days before the date of poll
(for candidate to publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September,2018, of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr. Mallu Ravi, H. No. # 8-2-293/82/NL/259, MP's and MLA's Colony, Road No. 10C, Jubilee Hills, Hyderabad, Telangana -500033.**

Name of political party: **INDIAN NATIONAL CONGRESS**
(Independent candidates should write "Independent" here)

Name of Election : **LOK SABHA, GENERAL ELECTIONS - 2024**

*Name of Constituency:**12 - NAGARKURNOOL PARLIAMENTARY CONSTITUENCY**

I Dr. MALLU RAVI, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and Dated	status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	JFCM Court, Mahabubnagar	Cr. No. 268/2011	Pending	U/s. 143, 353, 379, 332, 323, 324, 224, 506, 427, 153-A of IPC r/w. Sec.149 IPC and Sec.3 of PDPP Act.
2	JFCM Court, Mahabubnagar	CC No.340 of 2018	Pending	U/s. 332 r/w. 34 IPC
3	Add. MM-cum-AJCJ Courts, Rangareddy	CC No. 3671/2022,	Pending	U/s.147, 148, 332, 188, r/w 149 IPC, 7 CLA-1952
4	1-Spl. JFCM for Excise Cases	CC No. 470/2023	Pending	U/s. 143,147, 341, 290, r/w 149 IPC
5	MP/MLA Court	CC No. 43/2024	Pending	U/s 143,145, 147 r/w 149, 120b, 341,336, 427, 435, 152, 153, 353, 506 of IPC & Sec.3 of PDPP Act

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Date (S) of order (S)	Description of offence (S) & Punishment Imposed	Maximum Punishment Imposed
1	JFCM Court, Jadcherla	On 07.07.2001 in view of the visit of Y.S. Rajashekar Reddy, CLP leader at Nethaji Junction, Badepally, the police person Jadcherla were on Bandobash duty, while lit of crackers by party persons the SI obstructed them. At that I interfered in this matter to obstruct the SI in discharging his duties and also argued to continue illegal acts against the permission according to conduct the meeting.	I was admonished the punished awarded for the offence after giving warning U/s. 360(i) of CRPC and directed to execute a bond u/s. 360(I) CRPC to maintain good behavior in the public for a period of one year and not to repeat such offence and I was released U/s. 3 & 4 of probation of offenders Act.

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Note:-

1. The particulars regarding criminal cases pending against the candidate shall be in bold letters.
2. The matter in news papers shall be published in font size of atleast 12.
3. Details should be given separately for each case in separate rows.
4. If a candidate is contesting an election on the ticket of a particular party, he/she is required to inform the party about the criminal cases pending against him/her.
5. The candidate shall report about publishing of declaration regarding criminal cases immediately after such publication to the Returning Officer. In addition, he shall submit a report about publishing of the declaration regarding cases in Format C-4 along with the account of election expenses within 30 days of declaration of result of election. (a)In case of elections to the Lok Sabha and the Legislative Assemblies, this shall be submitted to District Election Officer concerned, (b) In case of elections to the Rajya Sabha and the State Legislative Council, this shall be submitted to the Returning Officer concerned